సీసీ రోడ్లకు ఎమ్మెల్యే కోరం శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు రూరల్, మార్చి 12: మండల పరిధిలోని పలు పంచాయతీల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం పలు సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. చీమల నాగరత్నమ్మ, ఆరెం కిరణ్, పాయం స్వాతి, కల్తి పద్మ, తాటి చుక్కమ్మ, మండల రాము, సురేందర్, కృష్ణప్రసాద్, బిక్షం, నాగార్జున, ప్రవీణ్, ముక్తి కృష్ణ, సత్యనారాయణ, శారద, రామకృష్ణ, రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పాల్వంచ డీఎస్పీ

కొత్తగూడెం టౌన్, మార్చి 12: కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఉన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

పాల్వంచ రూరల్, మార్చి 12: ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతిఒక్కరూ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జగన్నాథపురంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. సీడీపీవో కనకదుర్గ, ఏపీవో రంగా, పంచాయతీ కార్యదర్శి సాయిరాం, మురళి, అనసూయ, శంకర్ పాల్గొన్నారు.

సాగులో నూతన పద్ధతులు అవలంబించాలి

పాల్గొన్న డీఏవో, ఏడీఏ, అధికారులు

టేకులపల్లి, మార్చి 12: సాగులో రైతులు నూతన పద్ధతులను అవలంభించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వి.బాబురావు అన్నారు. మండలంలోని కోయగూడెం క్లస్టర్ ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేతలు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం డీఏవో మాట్లాడుతూ.. రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులను, శాస్త్రవేత్తల సలహాలను పాటించాలని కోరారు.

టెన్త్ విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

రామవరం, మార్చి 12: సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. హెచ్ఎం బాలాజీ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా షీటీం ఎస్సై రమాదేవి, నాయకులు ఎండీ రజాక్, వెంకటేష్, గుమ్మడి సాగర్, గూడెల్లి యాకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. టీచర్లు లక్ష్మి, రాధా, ఆండాలు దేవి, నాగేశ్వరరావు, రజియా సుల్తానా, చంద్రకళ, గణేష్, కృష్ణవేణి, ధీరజ్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

అశ్వారావుపేట, మార్చి 12: మున్నూరు కాపుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రకటించడం పట్ల ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక రింగు రోడ్డు సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి, పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. సత్యనారాయణ, తాడేపల్లి రవి, బండారు శ్రీనివాసరావు, టేగాల రామచంద్రరావు, బాలేపల్లి నాగరాజు, రామారావు, నాగబాబు, రమేశ్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ అధికారుల బదిలీలు

కొత్తగూడెం సింగరేణి, మార్చి 12: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సివిల్ అధికారులను బదిలీ చేస్తూ జీఎం పర్సనల్(ఈఈ, సీఎస్ఆర్) మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్జీ1 ఏరియాలో ఏజీఎం సివిల్‌గా ఉన్న నాగేశ్వరరావును రామగుండం రీజియన్‌కు బదిలీ చేశారు. కార్పొరేట్ డీజీఎం సివిల్‌గా ఉన్న వెంకటేశ్వర్లును అక్కడే జీఎం పీపీకి బదిలీ చేశారు. బెల్లంపల్లి ఏరియా డీజీఎం సివిల్‌గా ఉన్న సతీష్‌బాబును కార్పొరేట్‌కు, కార్పొరేట్ డీజీఎం సివిల్‌గా ఉన్న సూర్యనారాయణను కొత్తగూడెం రీజియన్‌కు బదిలీ చేశారు. కొత్తగూడెం ఏరియా సత్తుపల్లిలో ఎస్ఈ సివిల్‌గా ఉన్న షేక్ మదిన బాషాను బెల్లంపల్లికి, కొత్తగూడెం రీజియన్ ఎస్ఈ సివిల్‌గా ఉన్న కేడీఎన్ వరప్రసాద్‌ను ఆర్జీ1 సివిల్ విభాగానికి బదిలీ చేశారు. మణుగూరు ఏరియా డీవైఎస్ఈ సివిల్ రాజేంద్రప్రసాద్‌ను ఆర్జీ3కి, కార్పొరేట్ డీవైఎస్ఈ సివిల్ రవికుమార్‌ను సత్తుపల్లికి, ఎస్టీపీపీ డీవైఎస్ఈ సివిల్‌గా ఉన్న బీవీవీఎన్ పాత్రుడును మణుగూరుకు, మందమర్రి ఏరియా డీవైఎస్ఈ సివిల్‌గా ఉన్న శ్రీధర్‌ను కొత్తగూడెం కార్పొరేట్‌కు బదిలీ చేశారు. ఆర్జీ1 సూపర్‌బజార్ పర్సనల్ మేనేజర్ కూరాకుల ప్రకాశరావును కార్పొరేట్‌కు, ఆర్జీ1 డీవైపీఎం చక్రవర్తిని ఆర్జీ1 సూపర్‌బజార్‌కు, శ్రీరాంపూర్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌ను కార్పొరేట్‌కు బదిలీ చేశారు.

సేవాసమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కొత్తగూడెం సింగరేణి, మార్చి 12 : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కేసీవోఏ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేవా సెక్రటరీ మునీలా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హరిణి సత్యనారాయణరావు, కన్వీనర్ జీఎం పర్సనల్ బసవయ్య, విశిష్టఅతిథులుగా సరస్వతి బసవయ్య పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. టి.శ్రీనివాసరావు, ఇజాజ్ షరీఫవ, మునీలా, పుష్పలత, రమాదేవి, హిమబిందు, అరుణ, స్వర్ణలత, సుజాత, యాకూబీ, కోర్సు అధ్యాపకులు పాల్గొన్నారు.

సింగింగ్ శిక్షణా శిబిరం

కొత్తగూడెం సింగరేణి, మార్చి 12: సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 16వరకు ఐదురోజుల కమ్యూనిటీ సింగింగ్ శిక్షణా శిబిరం మంగళవారం ప్రారంభమైంది. స్థానిక చిల్డ్రన్స్ పార్కులో ఉన్న సింగరేణి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో జీఎం పర్సనల్ బసవయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో డీవైపీఎం సుశీల్‌కుమార్, స్కౌట్ మాస్టర్లు గోపాలకృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

వరాల వసంతం 'రంజాన్ మాసం'

రామవరం, మార్చి 12 : సృష్టికర్త ఒక్కడేనని, మానవులంతా కలిసిమెలిసి జీవించాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రంజాన్ మాసానికి స్వాగతం పలుకుతూ మంగళవారం రామవరం సుభాష్ చంద్రబోస్‌నగర్‌లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులందరూ ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

'జీరో' బిల్లుల కష్టాలు

200 యూనిట్లలోపు వినియోగించినా రుసుము చెల్లించాలంటూ బిల్లులు

ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తుదారుల పరుగులు

అశ్వారావుపేట టౌన్/ ములకలపల్లి/ చంద్రుగొండ, మార్చి 12: 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించిన నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద జీరో బిల్లులు జారీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇంకా చాలా మందికి భారీ కష్టాలనే తెచ్చిపెడుతోంది. అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ మండలాల్లోని అనేక మంది నిరుపేదలు నిర్ణీత యూనిట్లలోపే విద్యుత్‌ను వినియోగించినప్పటికీ వారిలో చాలా మందికి నిరాశే ఎదురైంది. విద్యుత్ బిల్లుల రీడింగ్‌కు వచ్చిన ఆ శాఖ అధికారులు అనేక మందికి పాత విధానంలోనే బిల్లులు జారీ చేశారు. గృహలక్ష్మి పథకం వర్తించకపోవడంతో వారందరికీ ఎప్పటిలాగే బిల్లులు వచ్చాయి. దీంతో వారంతా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. అయితే అర్హతలు, రేషన్ కార్డులు ఉండి.. 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించిన లబ్ధిదారులు బిల్లులు కట్టాల్సిన పని లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల ప్రకటించినప్పటికీ.. దానికి అసలు పరిష్కారమార్గం కోసం నిరుపేదలు ఎదురుచూస్తున్నారు. అయితే గృహలక్ష్మి పథకం వర్తించని నిరుపేదలు బిల్లులు కట్టాల్సిందేనని విద్యుత్ అధికారులు స్పష్టం చేస్తుండడంతో వారు ఆందోళన చెందుతున్నారు. మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాల వద్దకు పరుగులు పెడుతున్నారు. అయితే ఎడిటింగ్ ఆప్షన్ రాలేదంటూ అధికారులు చేతులెత్తేస్తుండడం గమనార్హం.

అశ్వారావుపేట టౌన్ : దరఖాస్తులు సమర్పించేందుకు బారులు తీరిన ప్రజలు

సారపాక : ఎంపీడీవో కార్యాలయం వద్ద పడిగాపులు పడుతున్న లబ్ధిదారులు

ఎంపీడీవో కార్యాలయం వద్ద పడిగాపులు

సారపాక, మార్చి 12 : మండలంలో ఉచిత కరెంటు జీరో బిల్లులు సగం మందికి రాక వాటిని సరిచేయించుకునేందుకు ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ పథకాలకు సంబంధించి ప్రజాపాలనలో దరఖాస్తులు ఆన్‌లైన్ ఎంటర్ చేయడంలో లోపాలు తలెత్తడంతో సమస్య ఉత్పన్నమవుతుందని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులు అందించినా పలు పంచాయతీల్లో, ఎంపీడీవో కార్యాలయంలో ఆన్‌లైన్ చేసే విషయంలో లోపాలు చోటుచేసుకోవడంతో అర్హత ఉన్నా జీరో కరెంటు బిల్లుకు, రూ.500లకే గ్యాస్‌కు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లబ్ధిదారునికి రేషన్‌కార్డు ఉన్నా, జీరో బిల్లు రాకపోయినా కరెంటు బిల్లు కట్టనవసరంలేదని బహిరంగంగానే ప్రకటించారు. అయితే మండలంలో సంబంధిత అధికారులు మాత్రం జీరో బిల్లు రాకపోయినా, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఓటీపీ సక్సెస్ రాకపోయినా కరెంటు బిల్లు కట్టాల్సిందేనని చెప్పడంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు ఆన్‌లైన్ ప్రక్రియలో ఎడిట్ ఆప్షన్ ఇంకా ఇవ్వకపోవడంతో తామేమీ చేయలేమని, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం కొసమెరుపు.

పేదల సొంతింటి కల సాకారం చేస్తా..

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

807 మందికి ఇండ్ల స్థలాలు పంపిణీ

కొత్తగూడెం అర్బన్, మార్చి 12 : పేద కుటుంబాలు కోరుకునే సొంతింటి కలను సాకారం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెంలో 807 మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 75 గజాల ఇండ్ల స్థలాలను అందించారు. పేదలు తమకు సొంతిల్లు కావాలని కోరుకుంటారని, దాన్ని నెరవేర్చే బాధ్యత ప్రజాప్రతినిధులుగా తమపై ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో పేదలకు ఇండ్ల పట్టాల కోసం పోరాడి అనేక కాలనీలు నిర్మించిన ఘనత సీపీఐదేనన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతాం

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి బడ్జెట్ అంచనాలను చదివి వినిపించారు. కౌన్సిలర్లు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. డీఆర్డీవో విద్యాచందన, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాల్వంచ, మార్చి 12: మున్సిపాలిటీ పరిధిలో రూ.10 కోట్లతో చింతలచెరువు అభివృద్ధి పనులు, మంచికంటినగర్, మసీద్‌గుట్ట, వెంకటేశ్వర హిల్స్‌కాలనీ, బాపూజీనగర్‌లో చర్చి రోడ్డు, నెహ్రూనగర్ కేఎల్ఆర్ కాలేజ్, ప్రశాంత్‌నగర్ కాలనీలోని సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు మున్సిపాలిటీ నిధులతో చేపట్టే పనులకు మంగళవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వినయ్‌కుమార్, స్వామి, సతీష్‌కుమార్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, పద్మజ, సుధాకర్, ఎర్రంశెట్టి ముత్తయ్య పాల్గొన్నారు.

ఇల్లే కోచింగ్ సెంటర్

సొంతంగా చదివి ఉద్యోగం సాధించాడు

అందరికీ ఆదర్శంగా నిలిచిన యువకుడు

చంద్రుగొండ, మార్చి 12: తానో మారుమూల ప్రాంతంలో ఉండి, ఇంటినే కోచింగ్ సెంటర్‌గా చేసుకుని సొంతంగా ఇంటి వద్ద చదివి కోలిండియాలో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు యువకుడు... వివరాల్లోకి వెళ్లితే... చంద్రుగొండ మండలం, పోకలగూడెం గ్రామానికి చెందిన గణేశ్. ఓ సాధారణ వ్యవసాయ కూలీ సుమన్–జ్యోతి దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడు శ్రీను ఐటీఐ చదివాడు. పెద్ద కుమారుడు గణేశ్ 1నుంచి 10 తరగతి వరకు పోకలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, డిప్లామా కొత్తగూడెంలో అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాలలో, బీ.టెక్ ఏపీలోని కాకినాడ ఇంజినీరింగ్ కళాశాలలో మైనింగ్ చేశాడు. 2023లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. కేంద్ర ప్రభుత్వ కోల్‌ఇండియా ఉద్యోగ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఝార్ఖండ్‌లో కోలిండియా అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం సంపాదించాడు. తాను ఇంటి వద్దనే ఉండి ఎటువంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండా ఉద్యోగం సంపాదించానన్నాడు. గణేశ్‌ను మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించారు.

పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబూరావు

వరి పైరును పరిశీలిస్తున్న డీఏవో బాబూరావు

చంద్రుగొండ, మార్చి 12: మండలంలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని దామరచర్ల, మద్దుకూరు గ్రామాల్లో వరి, పామాయిల్ తోటలను పరిశీలించి వరి పైరులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు సూచించారు. వరిపైరు పొట్టదశలో ఉందని, ఈ దశలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారి వినయ్, ఏఈవోలు, రైతులు ఉన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం : సీడీపీవో

అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

అశ్వారావుపేట రూరల్, మార్చి 12: మండలంలోని జీల్లేడుపాకల, రేగళ్ల, చెన్నాపురం కాలనీ గొత్తికోయ గ్రామాలకు మంగళవారం సీడీపీవో రోజారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన పూర్వీకులు తీసుకున్న చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో క్రయవిక్రయాలు చెల్లవు

మణుగూరుటౌన్, మార్చి 12: ప్రభుత్వ అసైన్‌మెంట్ భూముల్లో క్రయవిక్రయాలు చెల్లవని, 1/70 చట్టం అమలులో ఉన్న ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చట్టవిరుద్ధమని తహసీల్దార్ రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గుట్టమల్లారం పంచాయతీలోని సర్వే నెంబర్ 49 మల్లారం రెవెన్యూ పరిధిలో ఆక్రమణలో ఉన్న భూములను సర్వేయర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను జేసీబీతో కూల్చివేయించి, బోర్డులు ఏర్పాటు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం, పీవోటీ చట్టాల పరిరక్షణే తమ బాధ్యత అని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా రియల్ ఎస్టేట్ క్రయవిక్రయాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం

పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ

కొత్తగూడెం అర్బన్, మార్చి 12 : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణంలోని ప్రగతిశీల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలు సావిత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కే.కల్పనతో కలిసి మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరించే మతోన్మాద, పాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని, మహిళల హక్కులను, లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ నాయకులు జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, సతీష్, ముత్తమ్మ, జ్యోతి, గడ్డం పాపమ్మ, సుజాత, సి.సుజాత, భవాని, సావిత్రి, జ్యోతి, లక్ష్మి, హైమద పాల్గొన్నారు.

రవికుమార్‌కు నివాళి

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, మార్చి 12: మండలంలోని తూరుబాక గ్రామపంచాయతీ రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఆర్టీసీ మెకానిక్ బంగారి రవికుమార్ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం ఆయన నివాసానికెళ్లి రవికుమార్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొల్లి శేఖర్, నాయకులు రామిరెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

సిటీస్టైల్ జిమ్‌కు పతకాల పంట

భద్రాచలం, మార్చి 12: ఈ నెల 9, 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లోని చందానగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పట్టణంలోని సిటి స్టైల్ జిమ్‌కు మూడు బంగారు, ఒకటి రజత పతకం లభించిందని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. 69 కేజీల విభాగంలో మామిడి భూమికకు రజత పతకం, మాస్టర్–2లో 74కేజీల విభాగంలో మహంతి వెంకట కృష్ణాజీకి బంగారు, మాస్టర్–4లో 83 కేజీల విభాగంలో గొర్రె దుర్గేశ్వరరావుకు బంగారు, మాస్టర్–4లో 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహనరావు స్వర్ణ పతకం సాధించారన్నారు. పతకాలను సాధించిన క్రీడాకారులను జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రముఖులు గాదె మాధవరెడ్డి, జిమ్ క్రీడాకారులు అభినందించారు.

రేపు జాతీయ లోక్ అదాలత్

దమ్మపేట, మార్చి 12: దమ్మపేట కోర్టులో గురువారం జాతీయ లోక అదాలత్ నిర్వహించనున్నట్లు దమ్మపేట ఎస్సై సాయికిశోర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక అదాలత్‌లో పిటీ, యాక్సిడెంట్ కేసులను రాజీ చేసుకునే అవకాశం వుంటుందన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి చేయాలి

కొత్తగూడెం టౌన్, మార్చి 12 : క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష అన్నారు. మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రాంపై సమావేశాన్ని నిర్వహించారు. టీబీ సూపర్‌వైజర్లు, ఎస్‌టీఎస్‌లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు నగదు అందజేత

భద్రాచలం, మార్చి 12: పట్టణంలోని మార్కెట్ యార్డ్ అడ్డాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు అడ్డా ఆటో యూనియన్ నాయకులు ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్‌కు మంగళవారం నగదు అందజేశారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, మార్చి 12: భద్రాచలం దివ్యక్షేత్రంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య బలిహరణం, నిత్య హోమాలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు.

కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

దమ్మపేట, మార్చి 12: ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలంలోని లబ్ధిదారుల ఇంటికి అధికారులతో కలిసి వెళ్లి మంగళవారం అందజేశారు.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

అన్నపురెడ్డిపల్లి, మార్చి 12: ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు.

'బ్రిలియంట్' విద్యార్థుల ప్రతిభ

సారపాక, మార్చి 12: జిల్లా కేంద్రంలో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో సారపాక బ్రిలియంట్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు చైర్మన్ బీఎన్ఆర్ మంగళవారం తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

మణుగూరు ఏరియా జీఎంగా లలిత్‌కుమార్

మణుగూరుటౌన్, మార్చి 12: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం(జనరల్ మేనేజర్)గా డి.లలిత్‌కుమార్ పదోన్నతిపై రానున్నట్లు అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ఏరియా నుంచి గతంలో బదిలీపై వెళ్లిన ఆయన తిరిగి పదోన్నతిపై జీఎంగా రానున్నారు. ప్రస్తుత జీఎం దుర్గం రామచందర్ సీఅండ్ఎండీ కార్యాలయానికి పదోన్నతిపై వెళ్లనున్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలి

టేకులపల్లి, మార్చి 12: గర్భిణులు పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని సీడీపీవో తార అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ్‌లో ఆమె పాల్గొని గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. నిర్మల, సక్కుబాయి, కాలె పద్మావతి, పద్మ, లోకేశ్వరి, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

రైల్వే గూడ్స్ షెడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

మణుగూరుటౌన్, మార్చి 12: మణుగూరు రైల్వే స్టేషన్‌లో గూడ్స్ షెడ్డు ఏర్పాటుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు రైల్వే స్టేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్, మార్చి 12 : మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదీవెన సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు.

'ఉప ముఖ్యమంత్రిపై కులవివక్ష తగునా'

చంద్రుగొండ, మార్చి 12: